భవిత

కుటుంబానికి జ్యోతిష్యం, వాస్తు రెండూ రెండు కళ్ళు అనుకోవచ్చు. లేదా జ్యోతిష్యం నేత్రం అయితే వాస్తు దృష్టిగాను భావించవచ్చు. రెండూ కూడా అతిముఖ్యమైవే అన్నది నిర్వివాదాంశం.

జ్యోతిష్యాన్ని దశలుగా, వాస్తును దిశలుగా విభజించినప్పుడు మానవజీవితానికి దశలు, దిశలు మార్గ నిర్దేశకాలుగా చెప్పాల్సిందే... ఏది సరిగా లేకున్నా జీవితంలో ఇబ్బందులు తప్పవు. గతంలో పాఠకులకు అందజేసిన వివరాలనే కొంతమంది

# దశలే... దిశలను శాసిస్తాయా?

కోరిక మేరకు తిరిగి ప్రస్తావిస్తున్నాము.

1. చాలామంది దృష్టిలో కేవలం గురు, శుక్ర దశలే చాలామంచివని మిగిలిన శని, రాహు మొదలగునవి మంచివి కావని కొందరి అభిప్రాయం.

2. కేవలం తూర్పు, ఈశాన్యం, ఉత్తర గుమ్మాలే మంచివి అని, మిగిలినవి అస్సలు పనికి రావేమోనని భావిస్తూ ఉంటారు. అది సరైన విధానం కానేకాదు. మన జీవితానికి దశ, దిశ రెండూ ముఖ్యమే అన్నట్లుగా మన జాతకానికి ఏ దశ, ఏ దిశలు సరైనవి అన్నవి కూడా పూర్తిగా తెలుసుకోవాలి.

కొందరు... "మా అబ్బాయి ఎంతో బాగా చదువుతాడు. అసలు స్టేట్ ర్యాంక్ వస్తుందనుకున్నాం. కానీ, మినిమం కూడా రాలేదు. పైగా అఖండమైన శుక్ర దశ, గురు దశ నడుస్తున్నది" అంటుంటారు.

అలాగే మరికొందరు... "మా అమ్మాయికి జాతకరీత్యా అన్నీ బాగున్నాయి. ఎంతో చక్కని సంబంధాలు ముడిపడేదాకా వచ్చి పోతున్నాయి. పైగా మేం వాస్తు ప్రకారం ఈశాన్యం, తూర్పు ముఖ ద్వారం పెట్టి మరీ ఇళ్ళు కట్టుకున్నాం" అని చెబుతుంటారు.

ఈ విషయాలను గమనిస్తే... శుక్ర, గురు దశలు అయితే మంచి విద్య రావలని, ఈశాన్యం, తూర్పు అయితే పెళ్ళి కుదరాలనే భావన సామాన్య ప్రజలకు ఉన్న అవగాహనగా గమనించాలి.

ఒక వ్యక్తి యొక్క రాశి కర్కాటకం, నడిచే దశ శుక్ర దశ అయితే, బ్రహ్మాండమైన ఫలితాలు పొందుతారా? మిధున, కన్యా లగ్నాలయితే గురు దశ తిరుగులేనిదని చెప్పవచ్చా? ఏ వృశ్చిక లగ్నం వారో అయితే చంద్రదశ అమోఘమా? అసలు ముందుగా జాతక చక్రాన్ని పూర్తిగా పరిశీలించి ఆ లగ్నానికి నడిచే దశ (దశానాధుడు) గమనించి, ఆ దశానాధుడు వున్న స్థానాన్ని... మిగిలిన బలాలని మొత్తం గమనించి ఫలితాన్ని అంచనావేసి చెప్పాలే తప్ప కేవలం శుక్ర, గురులే మంచివి అని అనుకోకూడదు కదా! ఆ మాటకొస్తే... కుజ, రాహు, శని దశలు కూడా మంచివే. మొత్తం 12 లగ్నాలకి శుభ, పాపస్థానాలు యోగించే గ్రహాలు... స్థితి, యుతి, నడిచే దశలు,


డా॥ ఈడుపుగంటి పద్మజారాణి

ఎమ్మెస్సీ (మాథ్స్), ఎం.ఇడి, ఎం.ఏ (తెలుగు), ఎం.ఏ (సంస్కృతం) ఎం.ఏ (ఆస్ట్రాలజీ - గోల్డ్‌మెడలిస్ట్), పీ.జీ. డిప్లొమా ఇన్ ఇంజనీరింగ్ వాస్తు, ఎం.సి.వై.టి (యోగా), పీ.జీ. డిప్లొమా ఇన్ ప్రొఫెషనల్ కౌన్సెలింగ్, బీ.ఎల్.

జ్యోతిష్య వాస్తు పండితురాలు

శివం రోడ్, హైదరాబాద్. ఫోన్- 8143383814

www.padmajaastro.com




(గతవారం తరువాయి)

## స్త్రీ, పురుషులకు మాస నామములు...

| మాసము - | పురుషనామం - | స్త్రీ నామము |
|---|---|---|
| చైత్రము - | వైకుంఠుడు - | భూదేవి |
| వైశాఖము - | జనార్ధన - | కళ్యాణి |
| జ్యేష్ఠము - | ఉపేంద్ర - | సత్యభామ |
| ఆషాఢము - | యజ్ఞపురుష - | పుణ్యవతి |
| శ్రావణము - | వాసుదేవ - | రూపవతి |
| భాద్రపదం - | త్రివిక్రమ - | ఇందుమతి |
| ఆశ్వయుజం - | యోగీశః - | చంద్రమతి |
| కార్తీకము - | పుండరీకాక్ష - | లక్ష్మీ |
| మార్గశిరము - | కృష్ణ - | వాగ్దేవి |
| పుష్యము - | అనంత - | పద్మావతి |
| మాఘము - | అచ్యుత - | శ్రీదేవి |
| ఫాల్గుణము - | చక్రధారి - | సావిత్రి |

**కంచుకధారణము అనగా...**

శిశువుకు వస్త్రధారణము చేయుటను కంచుకధారణము అంటారు.

**నక్షత్రములు:** అశ్వని- చిత్త- రేవతి- పుష్యమి- అనూరాధా- ఉత్తర- ఉత్తరాభాద్ర- ఉత్తరాషాఢ- హస్త- స్వాతి- శుభములు.

**వారములు:** శుక్ర- బుధ- గురు వారములు.

పూర్వాహ్ణమందు- తారాబల చంద్రబల యుక్తముగానుండవలెను. శుభగ్రహము కేంద్ర త్రికోణములందు ఉండగా... పాపులు త్రిషష్టలాభ స్థానములందు వుండవలెను.

ఆధిపత్య శుభ, పాప స్థానాలు ఇలా ఎన్నెన్నో చూసి ఫలితాన్ని చెప్పాలి కదా! ఇది (జ్యోతిష్యం ద్వారా దశ నిర్ణయం) 50% అయితే వాస్తుపరంగా మిగిలిన 50% శాతం అంచనా వేయాలి.

ఎవరైనా మేషలగ్న జాతకులకి శుక్రలో శని నడుస్తుంటే వారు పశ్చిమ ముఖం వున్న ఇంట్లో వున్నా లేదా మకర లగ్న జాతకులకి దక్షిణ ముఖంతో వున్న ఇంట్లో వున్నా ఆశించిన ఫలితాలకు అవకాశం చాలా చాలా తక్కువ.

ప్రతి లగ్నానికి బాధక స్థానం అనేది అతి ముఖ్యమైనది. 12 లగ్నాలకి బాధక స్థానాలున్నాయి. బాధక కారక గ్రహాన్ని గుర్తించి ఆ దశల్లో ఇబ్బందులని ముందే హెచ్చరించాలి.

మేషలగ్నానికి 'శని' బాధకుడు అయినప్పుడు శనికి సంబంధించిన దశలలో ఆశించిన ఫలితం వస్తుందా? శనికి సంబంధించిన గృహానికి పశ్చిమం కలిసి వస్తుందా? జాతకంలో దశ సరియైనది కానపుడు మనం వుండే దిశ దానికి సంబంధించినదే అవుతుంది.

కన్యాలగ్నం అవుతూ ఈశాన్యంలో వుంటూ కనకపుష్యరాగాన్ని ధరించి అన్నీ వున్నా కూడా వివాహం కాని వ్యక్తులు ఎందరో ఉన్నారు. గురుడు, విద్య, సంతానం, ధనం, అభివృద్ధి, వివాహకారకుడు... ఎవరికైతే గురుడు ఇబ్బంది పెట్టే గ్రహమో వారికి ఇవి అన్నీ ఏర్పడటంలో ఆటంకాలు ఉంటాయి.

వారికి ఈశాన్యం కూడా ఇబ్బంది పెడుతుంది. అది గమనించి మార్చుకోవటం అన్ని విధాలుగా మంచిది. మరికొన్ని ముఖ్యమైన అంశాలు వచ్చేవారం భవితలో తెలుసుకుందాం.

(మిగతా వచ్చేవారం)